ప్రజాశక్తి
మంగళవారం 15 జులై 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

యువకుల డెత్‌స్పాట్‌గా కొనాయి చెరువు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరంలోని కొనాయి చెరువు యువకులకు డెత్‌స్పాట్‌గా మారింది. చెరువునకు రెండు వైపులా కంచె ఏర్పాటు చేశారు. ఒక పక్క ఖాళీగా ఉంది. దీంతో సరదాగా చెరువు చూద్దామని వెళ్లిన వారిని మింగేస్తోంది. దీనికి తోడు ఆత్మహత్యలు చేసుకుందామనే వారు కొనాయిచెరువును డెత్‌స్పాట్‌గా ఎంచుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఆరుగురు యువకులను చెరువు మింగేసింది. మరీ బాధాకరమైన విషయం ఏమంటే ఎయిడ్స్ రోగులూ దీంట్లోనే పడి మరణిస్తున్నారు. అందరికీ డెత్ స్పాట్‌గా మారిందని స్థానికులు చెబుతున్నారు. గన్నవరం పట్టణంలో 25 వేల జనాభా ఉండగా సగం ముందికి మంచినీరు దీని నుంచే సరఫరా చేస్తున్నారు. అలాంటి చెరువులో యువకులు పడి చనిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొనాయి చెరువును పది ఏళ్ల క్రితం పైలెట్ రిజర్వాయర్‌గా మార్చారు. అప్పట్లో ఐదు కోట్లు దాకా వ్యయం చేశారు. చెరువు లోతు చేయడంతో పాటు చుట్టూ సిమెంట్ రివిట్‌మెంట్ కట్టారు. రెండు అడుగుల ఎత్తులో గోడ నిర్మించారు. బుద్ధవరం, దావాజీ గూడెం నుంచి నీటిని చెరువులోకి పట్టేవారు. అదేవిధంగా గన్నవరంలోని పలు బోర్ల నుంచి దీనిలోకి నీరు పెడుతున్నారు. ఇక్కడ నుంచి ఫిల్టర్లలోకి నీటిని పెట్టి శుద్ధి చేసిన తర్వాత ప్రజలకు సరఫరా చేస్తారు. పంచాయతీ అధికారులు గ్రామంలో కొత్తగా బోర్లు వేసి నీటిని చెరువులో పెడుతున్నారు. చెరువు 15 నుంచి 25 అడుగుల లోతు ఉండటంతో ఎవరైనా పడితే ప్రాణాలు పోవడం తప్ప బయటకు రావడానికి వీల్లేకుండా పోతుంది. చెరువు చుట్టూ ఎక్కడ చూసినా 15 అడుగుల లోతు ఉంటుంది. నీటిని నిండా పెడితే లోతు మరింత పెరుగుతోంది. చెరువులో పడితే ప్రాణాలు పోవడం ఖాయం. దీంట్లో పడి బయటకొచ్చిన వారూ లేరు. చుట్టూ రక్షణ లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజలు లోపలకు వెళ్లకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

ఉయ్యూరు కోర్టుకు వంశీ

... వార్త 3లో

స్మార్ట్‌మీటర్లపై ఆందోళనలు

... వార్త 8లో

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

... వార్త 8లో

మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి నరసింహారావు

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

ప్రజలు ముఖ్యంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరినొకరు పరస్పర దూషణలకు పాల్పడుతూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మచిలీపట్నంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సాగునీరు అందక సకాలంలో వరి నాట్లు వేయలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించే విధంగా చూడాలన్నారు. చాలా మంది కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వలేదని, వారికి గుర్తింపు కార్డులు ఇస్తే పెట్టుబడి ఖర్చుల కింద బ్యాంకు నుంచి రుణం తీసుకునే అవకాశం ఉంటుందని, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో ఎరువుల కొరత రైతులను ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు యూరియా ఇప్పించి బహిరంగ మార్కెట్లో అధిక ధరల బారి నుంచి కాపాడాలన్నారు. జగనన్న కాలనీలో నేటికీ మౌలిక సదుపాయాలు వసతులు అరకొరగానే ఉన్నాయన్నారు. వర్షం వస్తే చెరువులను తలపిస్తున్నాయన్నారు. టిడ్కో ఇల్లు గృహ ప్రవేశాలు చేయించారు గానీ గోడలు నీళ్లు కారుతూ సరైన మురుగు నీటిపారుదల వ్యవస్థ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో పాలకపక్షం, ప్రతిపక్షం ఎక్కడా, ఎన్నడూ లేని విధంగా ఒకరిపై ఒకరు మాటల యుద్ధంతో పైచేయి సాధించడానికి చూసుకుంటున్నారు తప్ప ప్రజా సమస్యల్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇకనైనా పరస్పర దూషణలు కట్టిపెట్టి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వరావు, సీనియర్ నాయకులు కొడాలి శర్మ, నగర కమిటీ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా పోస్టర్‌న్ ఆవిష్కరిస్తున్న కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

16న మచిలీపట్నంలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 16న బుధవారం మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, డైకిన్ ఎయిర్ కండీషనింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, దెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్, గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, హెచ్డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, జోయాలుక్కాస్ జ్యువెలరీ, జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా క్యాపిటల్, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇన్నోవ్సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, బజాజ్ ఫిన్సర్వ్, రిలయన్స్ డిజిటల్ వంటి సుమారు 30 ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి, డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్‌కుమార్ తెలిపారు. ఈ కంపెనీల్లో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బిటెక్, బి.ఫార్మసి, పీజీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల్లోపు యువత అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration వెబ్‌సైట్ ద్వారా తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 96666 54641, 96767 08041, 99895 19495, 99664 89796 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేయండి

- అట్రాసిటీ యాక్ట్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి
- జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు వి.రాంచందర్

మాట్లాడుతున్న జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు వి.రాంచందర్

ప్రజాశక్తి-విజయవాడ

అధికారులు క్రమశిక్షణ, నిబద్ధతతో నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, డైరెక్టర్ డా.జి.సునీల్ కుమార్‌బాబు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్సీ జనాభా (2011 సెన్సస్ ప్రకారం 18.32 శాతం), ఎస్సీ వర్గాల్లో అక్షరాస్యత, వివిధ పథకాల అమలు, ఆరోగ్యం, పోషణ, భూ పంపిణీ, నవోదయం తదితర అంశాలను కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎక్కడా ఎప్పుడూలేని విధంగా పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని అమలుచేస్తోందని.. జిల్లాలో మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం చొరవ చూపుతున్నట్లు వివరించారు. తల్లికి వందనం పథకం అమలుతో పాటు మెగా పీటీఎం ఫలితాలను వివరించారు. కమిషన్ సభ్యుల విలువైన సూచనలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ సంక్షేమంలో జిల్లాను నెంబర్ వన్‌గా నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయనున్నట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమం, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, పాఠశాల విద్య, గ్రామీణ నీటి సరఫరా, డ్వామా, గృహ నిర్మాణం తదితర శాఖలు తమ పరిధిలో ఎస్సీల సమగ్రాభివృద్ధికి అమలుచేస్తున్న కార్యక్రమాల ప్రగతిని అధికారులు వివరించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులు, వాటిలో పురోగతిని, గ్రామాల్లో సైతం సీసీ కెమెరాల ద్వారా నిఘా వంటి విషయాలను సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ అట్రాసిటీకి సంబంధించి ఎస్సీల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మూడు నెలలకోసారి తప్పనిసరిగా డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ (మిగతా 2లో)

ప్రజలకు ఎటువంటి సమస్యా తలెత్తనివ్వొద్దు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్

ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సోమవారం ప్రధాన కార్యాలయంలో మరియు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడైతే ఎటువంటి సమస్య తలెత్తనివ్వకుండా అధికారులు అప్రమత్తంగా ఉండు చూసుకోవాలని అన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరు ఫిర్యాదు చేశారు వారి దగ్గరికి వెళ్లి సమస్యను అర్థం చేసుకొని ఆ సమస్యకు అర్థవంతమైన పరిష్కారాన్ని చూపించి శాశ్వతంగా సమస్య తలెత్తకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 3, ఇంజనీరింగ్ 6, రెవిన్యూ 4, వైద్య ఆరోగ్యం 3, పి ఓ యుసిడి 1 మొత్తం కలిపి 17 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానెట్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె అర్జున్ రావు, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సజన, జాయింట్ డైరెక్టర్ అమత్ డాక్టర్ లత, పర్యవేక్షణ ఇంజనీర్ పి సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం పారిశుద్ధ్య పర్యవేక్షణ : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్డు, బెంజ్ సర్కిల్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్, డెంటల్ కాలేజ్ రోడ్డు, ఈఎస్ఐ రోడ్, భగత్ సింగ్ రోడ్, సివిఆర్ ఫ్లైఓవర్, బిఆర్టిఎస్ రోడ్, నూజివీడు రోడ్, గణపతి రావు రోడ్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, పంజా సెంటర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సైడ్ డ్రైన్లలో వ్యర్థాలు పేరుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అనధికార ఫ్లెక్సీలు తొలగించాలని, నిర్మాణ వ్యర్థాలను రోడ్డుపైన ఉంచకుండా

ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. గులాబీ తోట అన్న క్యాంటీన్ పరిశీలించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కే షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్ పాల్గొన్నారు.

గడువులోగా అర్జీలను పరిష్కరించాలి : జెసి

ప్రజాశక్తి-విజయవాడ: సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారులకు వారి సమస్యలను సావధానంగా విని అర్జీదారుడు సంతప్తిచెందేలా సమస్యలకు పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోపాటు పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రెవిన్యూ పరమైన అంశాలతో పాటు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పిస్తారన్నారు. పిజిఆర్ఎస్‌లో 176 ఆర్జీలను స్వీకరించారు. ఇందులో 81 ఆర్జీలు స్వయంగాను 95 ఆర్జీలు ఆన్‌లైన్ ద్వారా స్వీకరించినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల, డివిజన్ స్థాయి అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.

మొదటిపేజీ తరువాయి

నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేయండి

మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. చట్ట ప్రకారం పరిహారం, ఉపాధి కల్పన తదితరాలపై చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా పీఎం ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్లు నిలబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక మద్దతుకు అదనంగా బ్యాంకులు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలన్నారు. పీఎంఈజీపీ, స్టాండప్ ఇండియా, పీఎం ముద్రా యోజన తదితర పథకాలకు బ్యాంకు రుణాల మంజూరుకు బ్యాంకర్లు చొరవచూపాలని, క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (సీజీటీఎంఎస్ఈ) కవరేజీ ద్వారా పూచీకత్తులు లేని రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం ఉపాధిపై ప్రత్యేకంగా దష్టిసారించాలన్నారు. బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ, ఉద్యోగుల పదోన్నతుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ జాప్యం ఉండరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులకు అవకాశం ఉందని రాంచందర్ పేర్కొన్నారు. ఎస్సీ రైతులను ఉద్యాన పంటల సాగు దిశగా ప్రోత్సహించడం ద్వారా మెరుగైన ఆదాయాలు పొందేలా చూడొచ్చన్నారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా షెడ్యూల్డు కులాల సంక్షేమాధికారి జి.మహేశ్వరరావు, డీసీపీ కేజీవీ సరిత, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

IN COURT OF PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), VIJAYAWADA.
E.P.NO: 438 / 2022
(In)
A.C.P. NO: 89/2020

Between:-
M/S MARGADARSI CHIT FUND (P) LTD., Vijayawada-2 .... D.H.R.
Vs
K.Narendra Kumar & Others .....JDR's

JDR.1. K.Narendra Kumar, S/o. K.Siva Kumar, Flat.No:- 502, Navayuga R.K Residency, Vanukuru, Near Gosala, Krishna District.
JDR.5. K.Madhuri, W/O. K.Narendra Kumar, Flat.No:- 502, Navayuga R.K Residency, Vanukuru, Near Gosala, Krishna District.

Please take notice that the Rule.54 EP Filed by the DHR for Recovery of Rs.2,07,000/- with subsequent interest, costs etc., posted to 30-07-2025 for your appearance. Publishing in Prajasakthi Daily Newspaper.

Be Pleased to Consider
S.Rajendra Prasad
Advocate for DHR
Vijayawada-2.
Vijayawada
Dt: 17-06-2025.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఎ.యస్.నెం. 187/2024

బిట్వీన్ :
Patra Mani ..... అప్పిలెంట్
ఎదిరి
Vangivarapu Babu Rao and others .... రెస్పాండెంట్స్

To,
R7 : Vangivarapu Velaslee, S/o V.Koresh, D.No. 5-7/7-40/8, K.L. Rao Nagar, 7th Line, Vijayawada, Krishna Dist.

పై నెంబరు అప్పీలులో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 21-7-2025 తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు అప్పీలును మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 21-7-2025

బొల్లిముంత విజయకుమార్,
అప్పిలెంట్ తరఫు అడ్వకేట్,
తెనాలి. సెల్ నెం. 9010201029

ప్రకటన
మహారాజశ్రీ స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మొబైల్ కోర్ట్ ప॥గో॥జిల్లా, ఏలూరు
ఒ.ఎస్.నెం. 380/2022

బిట్వీన్ :
తానంకి ప్రభాకర్‌రావు ...వాది
మరియు
కొండూరు నాగార్జున ...ప్రతివాది

వాది తరఫు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన కొండూరు నాగార్జున, S/o. నల్లయ్య, C/o. S.S. సీనియర్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ, NTR జిల్లా.

పై కోర్టులో **ది. 18-07-2025 తేదిన ఉదయం గం. 10:30 ని॥లకు** వాయిదా అయి ఉన్నది. కావున స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేని ఎడల సదరు దావా తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

కె.వి.ఆర్.కె. సుబ్బారావు
కె. మోక్ష
అడ్వకేట్స్
ఏలూరు
ఏలూరు
ది. 13-07-2025

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED
(An undertaking of the Govt. of Andhra Pradesh)
Zonal Office: Industrial Park : VIJAYAWADA - 520 007.

e-Procurement Notice

TENDER NOTICE No.02,03/ZM-VJA/APIIC/2025-26 Dt: 14.07.2025

Name of the work: (1).Construction of Rain water Harvesting Pits at Phase-III, Industrial Park, Veerapanenigudem, Krishna District under MSE-CDP Funds. **ECV:Rs.686844.00** (2) Additional works for Existing A4 Quarter in NTS 424, Revenue Ward 10, MG Road, Vijayawada. **ECV: Rs.3903424.00.** Bid download starts from **14.07.2025 at 8.00 PM** and last date for submission of bid is on **21.07.2025 at 3.00 PM.** The details of Tender Notice and bid document can be downloaded from website **www.apeprocurement.gov.in.**

ZONAL MANAGER
APIIC : VIJAYAWADA

దస్తావేజులు పోయినది

నా క్లయింట్ కృష్ణా జిల్లా,పెనమలూరు మండలం, పెనమలూరు గ్రామము,అంబేత్కర్ కాలనీ డోర్ నెం: 7-126, వాస్తవ్యులు పుట్టినీడి రాజు గారి కుమారుడు పుట్టినీడి షన్ముఖ గారి సంజాయిషీతో యావన్మందికి తెలియ జేయునది ఏమనగా.

ది.15-06-2025 న నా క్లయింటు తను పుష్పాహోటల్ సెంటర్ నందు జిరాక్సు తీసుకొని కోర్టు దగ్గరకు వెళ్ళగా లింకు ఒరిజినల్ దస్తా వేజు గల పాలిథిన్ కవరు పోయినవి. దస్తావేజు నెంబరు 1989/2020కు లింకు దస్తావేజు నెం: 69/2013లు కంకిపాడు సబ్ రిజిష్టారు వారి ఆఫీసు నందు రిజిష్టరు కాబడిన అంబే త్కర్ కాలనీలోని స్థలం 241.89 చ.గ ల దస్తావేజు. రీ స్వరే నెం: 99/2, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం: 2264, డోర్ నెం : 7-126, గల ఒరిజినల్ లింకు దస్తావేజు దారిలో జారీ పోయినట్లు గమనించి, మరల వెనుక కు వెళ్ళి విచారించగా దొరకలేదు. సదరు లింకు దస్తావేజు ఎవరికైన దొరికినచో పై తెలిపిన అడ్రసుకు గాని, దిగువ నా అడ్రసు కు తెలియజేయగలరు

ఇట్లు :-
D.N. Bharath Kumar,
Advocate, Ajith SinghNagar
Vijayawada - 15,
Cell:9121002688

మహారాజశ్రీ విజయవాడ రెండువ అదనపు జిల్లా జడ్జి మరియు సెషన్స్ కోర్టు విజయవాడ.
E.P. No.58 of 2023 in O.S No. 10 of 2001

Between:
M/s. Jana Chaitanya Housing (P) Limited, Rep by its Special officer, Vijayawada ... వాది
మరియు
M/s. Natajaj Enterprises, Rep by its Managing Partner, Veeramachineni Mahalakshmi ....ప్రతివాది.

ప్రతివాదులు :
JDR. No.9. వీరమాచనేని మహాలక్ష్మి, W/o, (లేటు) మల్లేశ్వర రావు, Door No.6-3-596/47/A/301, వెంకటరామ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్
JDR. No.10. వీరమాచినేని పృథ్వి శ్యామ్, S/o, (లేటు) మల్లేశ్వర రావు, Door No.6-3-596/47/A/301, వెంకటరామ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్

పై నెంబర్ గల దావా నందు పైన తెలిపిన ప్రతివాదులకి సామాన్లు అందజేయు నిమిత్తం ది. 31- 07-2025 తేదీన కోర్టు వారు వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం : 10:30 లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను, లేనియెడల వారిపై పరోక్షమందు సదరుపై దావా తీర్మానం కాబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం)

ఇట్లు
బి.వి.ఎస్.ఆర్.ప్రసాద్
వాది తరఫున అడ్వకేట్, విజయవాడ.
సెల్ : 9440 174 693

సర్టిఫికెట్లు పోయినవి

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామ 3వ వార్డుకు చెందిన అక్కిశెట్టి మౌనిక, తండ్రి అక్కిశెట్టి సాంబశివరావుకు చెందిన ఎస్.ఎస్.సి., డిగ్రీ ప్రొవిజినల్స్ మరియు డిగ్రీ మార్కుల లిస్టులు పోయినవి. ఇటీవల తన ఇంటి నుండి జిరాక్స్ సెంటర్‌కు వస్తుండగా మార్గంమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగలరు. లేదా తన సెల్ నెం. 9963718888 కు ఫోన్ చేసి చెప్పగలరు.

ఇట్లు
అక్కిశెట్టి మౌనిక, తండ్రి సాంబశివరావు,
అవనిగడ్డ, అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా.
సెల్ : 9030143735

CHANGE OF NAME

I **BANDI VENKAYYA.** (new name) PREVIOUS CALLED **BANDI SIVA KRISHNA.** (old name) **S/o BANDI JANAYYA.** PULLURU (post) MYLAVARAM MANDAL ntr (dist) AP,pin 521230

I HAVE CHANGED MY NAME AS **BANDI VENKAYYA** (NEW NAME) **s/o BANDI JANAYYA.** HERE AFTER MY NAME KNOWN AS **BANDI VENKAYYA (NEW NAME)**

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన శ్రీ శీరా సాంబశివ రావు, తండ్రి అప్పారావు, నివాసము: డోర్ నెం. 37-1-25A, బాడవపేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా వారి సంజయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా: ది: 13-07-2025 వ తేదీ ఉదయము 10:00 గంటల సమయములో నా క్లయింటు పటమట సబ్ రిజిస్ట్రారు కార్యాలయము, విజయవాడలో విజయవాడ మునిసిపల్ కార్పొరేషను వారి తరపున విజయవాడ మున్సిపల్ కమిషనరు గారిచే తన తండ్రి శీరా. అప్పారావు పేరిట రిజిష్టరు కాబడ్డ రిజిష్టరు కన్వేయన్స్ డీడ్ నెంబరు: 852/2005 (తేదీ 17-02-2005) ను జిరాక్స్ నిమిత్తము బాడవపేటలోని తన ఇంటి నుంచి బయలుదేరి అమ్మాఫంక్షన్ హాలు, విజయవాడ కు చేరుకుని చూసుకొనగా పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజు మార్గము మధ్యలో పడిపోయినది సదరు దస్తావేజు నిమిత్తము ఎంతగా వెదికిననూ ఆచూకీ తెలియలేదు, సదరు దస్తావేజుని ఎవరైనా కనుగొనినచో, దయచేసి నాకు గాని నా క్లయింటునకు తెలియచేయ గలరు సదరు దస్తావేజుపై ఎవరైననూ ఎటువంటి లావాదేవీలు జరిపిననూ చెల్లనేరవని తెలియచేయటమైనది.

ఇట్లు,
షేక్.బాజీ,
అడ్వకేట్, విజయవాడ,
సెల్ నెంబరు: 8341139575.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE, PRAKASAM DISTRICT
Arbitration Claim Petition No. 30/ 2022

M/s. Shri Ram Chits (P) Limited, Chirala Branch, Rep. by its Branch Manager / Foreman cum Legal Authorized Holder - Disputant
VERSUS
1. Kaza Venkata Ramana and 3 others - Opponents

Notice

To,
Opp-1. Kaza Venkata Ramana, S/o. **Mallikarjuna Rao,** R/o:-D.No.6-13-2, Gunnabattula aachaiah, Gollapalem gattu, Vijayawada, Krishna Dist.
Opp-2. Kaza Venkata Durga, W/o. **Venkata Ramana,** R/o:-D.No.6-13-2, Gunnabattula aachaiah, Gollapalem gattu, Vijayawada, Krishna Dist.
Opp-3. Pattam Raju, S/o. **Rama Rao,** R/o:-D.No.42-62-1, Ajith Singh Nagar, Vijayawada, Krishna Dist.
Opp-4. Parupudi Jaya Bau, S/o. **Sambasiva Rao,** R/o:-172J, Opp. Railway Ground, Satyanarayanapuram, Vijayawada, Krishna Dist.

Where as the above named disputant has instituted a claim for recovery of **Rs.1,30,315/- (Rupees One lakh thirty tthousand and three hundred and fifteen only)** against you, you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **29-07-2025** at O/o Deputy Registrar Of Chits, Ongole , **10.30 A.M.** in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

గెస్ట్ లెక్చరర్ పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఏ అండ్ టి గ్రూపులో కామర్స్ సబ్జెక్టు బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీకు దరఖాస్తులు కోరుతున్నట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ దొరబాబు తెలిపారు. ఈ పోస్టుకి దరఖాస్తు చేసుకునేవారు ఎం కామ్ ద్వితీయ శ్రేణిలో పాసై 50 శాతం మార్కులతో పీజీలో టాక్సియేషన్ సబ్జెక్ట్ స్పెషలైజేషన్ ఉండాలని తెలిపారు .అర్హత ఉన్నవారు ఈ నెల 16వ తారీకు లోపు రెండు సెట్ల అప్లికేషన్లతో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అందజేయాలన్నారు. 17వ తేదీ సాయంత్రం మూడు గంటలకు డెమో ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు** : ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్రం (బోటనీ) గెస్ట్ లెక్చరర్ పోస్టు కు అర్హులైన వారి నుండి ధరఖాస్తులు కోరుతున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ విఎస్ బీ రాజ్యలక్ష్మి తెలిపారు. వృక్షశాస్త్రం నందు ఎమ్మెస్సీ ఉత్తీర్ణులై 50 శాతం మార్కులు సా ధించిన అభ్యర్థులు ఈనెల 15 నుండి కళాశాలలో ధరఖాస్తు చేసుకోవచ్చని 21న కళా శాలలో డెమో/ ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు.

ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ చేయూత

ప్రజాశక్తి-చల్లపల్లి : క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న యువకునికి ఇండియన్ విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ వేములపల్లి సురేష్, రోజా దంపతులు సోమవారం రూ 50 వేల అందించారు. కొక్కిలిగడ్డ శశాంక్ బాబు శశాంక్ బాబు హాడ్జికిన్స్ లింఫోమా అనే బ్లడ్ క్యాన్సర్ అనే బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. గత ఏడాది తండ్రి మరణించడంతో తల్లి పాగోలులో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్న యువకుని ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న స్పందించి తమ సంస్థ ద్వారా తమ సంస్థ ద్వారా రూ 50 వేల సాయం అందజేశారు చేశారు.

అశోక్‌గజపతిరాజు నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : గోవా గవర్నర్గా టిడిపి సీనియర్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి, మాజీ ఎంపీ అశోక గజపతిరాజు నియామకం పట్ల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నియోజకవర్గ పార్టీ కార్యాల యం వద్ద ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో ముఖ్య నేతలలో ఒకరైన అశోక గజపతిరాజు విజయనగరం నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి అనేక మార్లు ఎన్నికయ్యారని, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా సేవలందించి వివిధ రంగాల్లో పలు కీలక సంస్కరణలు తీసుకువచ్చారని కొనియాడారు. టీవీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, బం డే రాఘవ, పరుచూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలందిస్తాం

- మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ నాని

ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా కుంచే దుర్గా ప్రసాద్ (నాని) సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ చిలంకుర్తి పిచ్చేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు మార్కెట్ యార్డ్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులతో మార్కెట్ యార్డ్ కార్యదర్శి భాస్కరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, పలువురు కూటమి నాయకులు బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు. రైతులకు మేలైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని పాలకవర్గ సభ్యులకు వారు సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. మార్కెట్ యార్డ్ ద్వారా సకాలంలో అర్హులైన రైతులకు వ్యవసాయ యంత్ర

ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

పరికరాలు సబ్సిడీ ధరకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే ఎరువులు, విత్తనాలను సకాలంలో అందించడమే కాకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే కార్యక్రమాలు చేపడతామన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. ధాన్యం విక్రయించిన గంటల వ్యవధిలోనే రైతుల ఎకౌంట్లకు బిల్లులు వేస్తున్నామని కుంచే నాని తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు ఉద్బోధించారు. సోమవారం సాయంత్రం ఆయన ఉయ్యూరు మండలంలోని శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన క్రీడల సన్నద్ధ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యాసంస్థలో క్రీడల నిర్వహణ సౌలభ్యం నిమిత్తం నీలం, ఎరుపు, ఆకుపచ్చ, పసుపు రంగు విభాగాల వారీగా విద్యార్థులను విభజించి వారి బందానికి నాయకులుగా నియమితులైన వారికి నియామక పత్రాలను అందించి అభినందించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ క్రీడా జ్యోతి వెలిగించి విద్యార్థుల చేతికి అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దాని సాధనకు కృషి చేయాలన్నారు. జీవితంలో ఏమి కాదలుచుకున్నామో దాని పట్ల స్పష్టత కలిగి ఉండాలని, తల్లిదండ్రులు, గురువుల దిశా నిర్దేశాలను ఆలకించాలని సూచించారు. జీవితంలో కొన్నిసార్లు అనుకున్న దానికి

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

విరుద్ధంగా జరిగే పరిస్థితులు ఉంటాయని, కానీ నిరాశ చెందకుండా వచ్చిన అవకాశా లను అందిపుచ్చు కోవాలన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా, పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగే లక్ష్యంగా ఉండాలని, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల చైర్మన్ మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డాక్టర్ సూర్యశేఖర్, మాదల సుష్మ, ప్రిన్సిపల్ పద్మజావాణి, వైస్ ప్రిన్సిపల్ రుద్ర కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

కంకిపాడు పిఎసిఎస్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు పిఎసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. చైర్మన్‌గా సుంకర శివ, డైరెక్ట ర్లుగా గోళ్ళ జయరాం, దోదాసుల నాగేశ్వరరావు (ఈడుపుగల్లు) లు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి,మాజీ ఎంపీపీ దేవినేని రాజాలు పదవిస్వీకారం చేసిన కొత్తకమిటీలకు అభినందనలు తెలిపారు. సర్పంచ్ బాకీ రమణ, టీడీపీ కీలక నేత తుమ్మలపల్లి హరికష్ణ, జనసేన రాష్ట్ర నాయకులు మండలి రాజేష్ ఆసుపత్రి, చైర్ పర్సన్ బోయిన రోహిణీ కుమారి, జనసేన నేతలు ముప్పా రాజా, యార్డు వైస్ చైర్ పర్సన్ కళ్యాణీ, డైరెక్టర్ గుడివాడ సామ్రాజ్యం పాల్గొన్నారు.

‘మీకోసం’ అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందుతున్న మీకోసం అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, అదనపు ఎస్ పి సత్యనారాయణ, కె ఆర్ ఆర్ సి. ఎస్.డి.సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్ డి ఓ కే స్వాతి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజులతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎమీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 194 అర్జీలు అందినట్లు కలక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డి ఎస్ ఓ,జి.మోహన్ బాబు,పరిశ్రమల శాఖ జి ఎం,ఆర్.వెంకట్రావ్, రహదారులు భవనాలు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ లు లోకేష్, నటరాజు డీఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, డిపిఓ జే అరుణ, డ్వామా పిడి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి : ఎస్పి

ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దృక్పథంతో మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొనే సమస్యకు పరిష్కారం , చట్ట పరంగా న్యాయం అందించడానికి కష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం 38 ఫిర్యాదులు అందిగినట్లు జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు తెలిపారు.

సమస్యలు వింటున్న ఎస్‌పి గంగాధరరావు

ఉయ్యూరు కోర్టుకు వంశీ హాజరు

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా జిల్లా ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సోమ వారం హాజరయ్యారు. వివిధ కేసుల్లో నిందితుడుగా ఉన్న వంశీ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి సోమవారం గన్నవరం కోర్టులో హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన గన్నవరం కోర్టుకు వచ్చారు. గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సెలవ కావడంతో ఉయ్యూరు కోర్టులో హాజరు కావాలని ఆదేశించారు. కోర్టు షరతులు నేపథ్యంలో ఉయ్యూరు కోర్టులో హాజరై సంతకాలు చేశారు. తీవ్ర జ్వరంతో నీరసంగా ఉన్న వంశీ ఆరోగ్యం సరిగా లేకపోయినా కోర్టులో హాజరయ్యారు.

చెరువులో మట్టి తవ్వకాలు నిలువరించాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు చింతలమడ పరిధిలోని చెన్నకేశవకోడు పక్కన ఉన్న డ్రెయినేజీ పోరంబోకు భూమిలో చెరువులో మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని రైతులు జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీని కలిసి సోమ వారం. వినతిపత్రం సమర్పిం చారు. చెరువు తవ్వకం ద్వారా చెన్నకేశవకోడుపై ఆధారపడి చింతలమడ, బిరుదుగడ్డ, దేవరకోట, దాలిపర్రు గ్రామాలకు చెందిన రైతులు సాగుచేస్తున్న సుమారు 300 ఎకరాలు బీడుగా మారే అవకాశం ఉందని తెలిపారు. చెరువు తవ్వి కట్టలు వేస్తున్నారనీ వివరించారు. చెరువులోని పనులను అడ్డుకుని కట్టలు తొలగించాలని కోరారు. మాజీ డీసీ చైర్మన్ వీరమాచనేని భవానీప్రసాద్ సమస్య తీవ్రతను కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన కలెక్టర్డీకే బాలాజీ రెవెన్యూ, డ్రెయినేజీ అధికా రులతో ఫోన్లో మాట్లాడి తగుచర్యలు తీసుకోవాలని అదేశాలిచ్చారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

తులసీరత్నం సేవలు చిరస్మరణీయం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉచితంగా 80 సెంట్లు స్థలం అందించి పి హెచ్‌సి భవనం పూర్తయ్యే వరకు సొంత ఇంటిని ఆరోగ్య కేంద్ర నిర్వహణకు అందించిన నాదెళ్ల తులసీరత్నం చిరస్మరణీయురాలని అవనిగడ్డ శాసనసభ్యులు బుద్ధ ప్రసాద్ కొనియాడారు. వితరణ శీలి, తులసి రత్నం ఇటీవల పురిటిగడ్డలో కన్నుమూయగా ఆమె కుమారుడు జిల్లా మాజీ రవాణా శాఖ అధికారి నాదెళ్ల శివరామకష్ణయ్యను స్వగహంలో సోమవారం ఎంఎల్‌ఎ పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం పిహెచ్ సి మంజూరు చేస్తేఎంతో విలువైన స్థలాన్ని ప్రజల కోసం అందించి ప్రభుత్వానికి సహకారం అందించిన దన్యజీవి తులసి రత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రాజులపాటి అంకమ్మ, ఏఎంసీ డైరెక్టర్ వెంకట నరసయ్య, టిడిపి నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, పరుచూరి సురేష్ పాల్గొన్నారు

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం: జడ్జి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మధ్యవర్తిత్వం ద్వారా చిన్న కేసులు పరిష్కారం చేసుకోవాలని అవనిగడ్డ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, సబ్ డివిజన్ చర్చ్ జస్టిస్ కె అరుణ సూచిం చారు. సోమవారం అవనిగడ్డ కోర్టులో మండల న్యాయ సేవ అధికార కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వి స్వర్ణలత, ఏజీపీ ఈశ్వరరావు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కనక రఘురాం ప్రసాద్, మధ్యవర్తత్వ కమి టీ సభ్యులు కొండవీటి ఈశ్వరరావు, తోట వీరబాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్డు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం గ్రామపంచాయతీ శివారు తాడిగూడెం నుంచి నరుకుళ్ళపాడు వెళ్లే రహదారిలో కోతమిల్లు దాటిన తర్వాత తారు రోడ్డు కోసుకుపోయి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రోడ్డు దెబ్బతిన్న ప్రాంతాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భారీ వరదలు వచ్చినప్పుడు ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతిందని, తాడిగూడెం, వెలగలగూడెం రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ఇదే మార్గంలో రాకపోకలు కొనసాగించాలని అన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం చాలా ప్రమాదకరంగా మారిందని, రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసిన వారు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. కనుక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి వెంటనే ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి రైతాంగానికి మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు పాల్గొన్నారు.

9, 10 తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ప్లీనరీ సమావేశాలు ఆగస్టు 9, 10 తేదీల్లో కొండపల్లి మున్సిపాలిటీలో క్రాంతి హైస్కూల్‌లో రెండు రోజులపాటు జరగనున్నాయి. ఈ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు బి గోపి నాయక్ కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు సోమవారం పిలుపునిచ్చారు. ప్లీనరీ కి సంబంధించిన గోడ పత్రికను క్రాంతి హైస్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న నేటికీ సంక్షేమ హాస్టల్‌లో, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదని, జిల్లాలో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్నారని అన్నారు. విద్యార్థులు, విద్యావంతులు కొండపల్లిలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎం.మహేష్, జెవివి జిల్లా అధ్యక్షులు మురళీమోహన్ ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కుశాల్ కుమార్ పాల్గొన్నారు.

నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఒప్పందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ), ట్రాన్సాక్షన్ అడ్వైజరీ సర్వీసుల (టీఏఎస్) కోసం నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (నాబ్‌ఫిడ్)తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఒయు) చేసుకున్నట్లు నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ సంస్థ డైరెక్టర్ రాజ్ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్ట్రాటజిక్ అడ్వైజర్‌గా పనిచేసే ఈ బ్యాంకు, అమరావతి నగర అభివృద్ధి కోసం కీలకమైన విత్తన ప్రణాళిక రూపకల్పనలో ఏపీసీఆర్డీఏకి మార్గనిర్దేశనం చేస్తుందని తెలిపారు. వివిధ ప్రాజెక్టులకు అవసరమైన ఫైనాన్షియల్ మోడళ్ల రూపకల్పనలో, సంబంధిత స్టేక్ హోల్డర్లు, పెట్టుబడిదారులతో నడిచే సమగ్ర సంప్రదింపులకు ఈ సంస్థ ఏపీసీఆర్డీఏకి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. అమరావతి నగరాన్ని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలన్న ఏపిసిఆర్‌డిఏ లక్ష్యానికి భాగస్వామిగా ఉండడం తమకు గౌరవంగా ఉందన్నారు.

విఒఎల సమస్యలపై వినతి

విజయవాడ : విఒఎలకు కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, 5జి మొబైల్స్, సిమ్ కార్డ్స్, ఐడి కార్డ్స్, యూనిఫామ్ ఇవ్వాలని, గౌరవ వేతనం విఒఎ అకౌంట్లోనే జమ చేయాలని, పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎపి వెలుగు యానిమేటర్స్ (విఒఎ) ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, ఎ.కమల మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దుచేసి, పని భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో వివోఏలు పొదుపు సంఘాల మహిళలకు దీర్ఘకాలకంగా సేవలందిస్తున్నారన్నారు. కాల పరిమితి సర్క్యులర్ రద్దు కోసం ఉద్యోగ భద్రత కోసం, అధికారులకు గత ఐదేళ్లుగా అనేక పర్యాయాలు వినతిపత్రాలు అందించామన్నారు. ఇటీవల సిఎం చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి.. ఆ హామీ ప్రకారం మెప్మా ఆర్పిలకు, కాల పరిమితి సర్క్యులర్‌ను అభయన్స్‌లో పెడుతూ పట్టాభివృద్ధి శాఖ మెమో నెంబర్ 2822995/ఎంఏఎస్/2025, జులై 2న జారీ చేశారన్నారు. సెర్ప్‌లో పనిచేస్తున్న విఒఎలకు కూడా ఈ మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని, విఒఎల ఉపాధిని కాపాడాలని ఆమె అన్నారు. దీర్ఘకాలికంగా సెర్ప్‌లో ఎలాంటి సౌకర్యాలు లేకుండా పనిచేస్తూ మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, ప్రమాదం జరిగి అంగవైకల్యం ఏర్పడిన వారికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆమె కోరారు. పిఎం జెజెబివై, పిఎంఎస్‌బివై పథకాల ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలన్నారు. మృతిచెందితే పది లక్షల ఇన్సూరెన్స్ వారి కుటుంబాలకు అందేలా చూడాలన్నారు. మొబైల్స్, సిమ్ కార్డులు ఐడి కార్డులు యూనిఫామ్ ప్రభుత్వమే ఇవ్వాలని, గౌరవ వేతనం విఒఎ అకౌంట్ కి జమ చేయాలని ,అర్హులైన వారిని సిసిలుగా ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి, విఒఎ యూనియన్ జిల్లా నాయకులు టి.విజయలక్ష్మి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కమల, తదితరులు

కుక్కలు, కోతుల బెడద నుండి కాపాడండి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండల కేంద్రంలో దోమలు, కుక్కలు, కోతుల నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ విస్సన్నపేట గ్రామంలో విపరీతంగా పెరిగిన దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయని పారిశుధ్యం వల్ల దోమలు పెరిగి ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయని అలాగే పాఠశాలలు పునఃప్రారంభం అవ్వటం వలన పిల్లలు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు సందు గొందుల్లో వెళ్లేటప్పుడు కుక్కలు వారిని వెంటపడి దాడి చేసే ప్రయత్నం చేస్తున్నాయని కోతులు కూడా పాఠశాల పిల్లల క్యారేజీలు లాగాలనే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. దోమల మందును పిచికారి చేయాలని అలాగే కుక్కలను పట్టించి ఊరికి దూరంగా అటవీ వైపు తీసుకెళ్లి వదిలివేయాలని, కోతుల్ని కూడా పట్టించాలని సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో చిన్నరాట్నాలు, గ్రామపంచాయతీ ఇఒ కె.హరికృష్ణ కుమార్‌కు సిపిఎం మండల కమిటీ వినతిపత్రం అందించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం మండల కమిటీ సభ్యులు కరెడ్ల ధనలక్ష్మి వినుకొండ రంగారాణి పాల్గొన్నారు.

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పిల్లల్లో పెరుగుతున్న మయోపియా కంటి వ్యాధి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : పిల్లల్లో పెరుగుతున్న మయోపియా కంటి వ్యాధికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్‌విపిఈఐ వైద్యులు కన్సల్టెంట్ ఆప్టోమెట్రిస్ట్ అండ్ మయోపియా స్పెషలిస్ట్ సౌభిక్ చెల్ సూచించారు. ఈ మేరకు నగరంలోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో సోమవారం మయోపియా కంటి వ్యాధి పట్ల తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల్లోని ప్రస్తుత మయోపియా పెరగడం గమనిస్తే ఇది 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం మందికి అంటే ప్రతి ఇద్దరిలో ఒకరు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందన్నారు. భారతదేశంలో ముఖ్యంగా పిల్లల్లో మయోపియా వేగంగా పెరగడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. 'సాధారణంగా 6.00 కంటే ఎక్కువ డయోప్టర్లు ఉన్న పిల్లల జీవితంలో తరువాతి కాలంలో అంధత్వ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. మయోపియా వ్యాధి సోకినా వారు దగ్గర వస్తువులను స్పష్టంగా చూడగలుగుతారు కానీ దూరపు వస్తువులు వారికి అస్పష్టంగా కనిపిస్తాయన్నారు. కళ్ళు తిరగడం, తరచుగా కళ్ళు రుద్దడం, స్క్రీన్లు లేదా పుస్తకాలు మొహం దగ్గరగా పెట్టుకోవటం, తరగతిలో బోర్డును చూడటంలో ఇబ్బంది పడటం వంటివి మయోపియా వ్యాధికి హెచ్చరిక సంకేతాలని ఆయన చెప్పారు. దీనిని గుర్తించటంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అన్నారు. ఈ వ్యాధికి జన్యుపరమైన, జీవనశైలి రెండూ కారణమని చెప్పారు. స్మార్ట్‌ఫోన్లు చూస్తూ గంటల తరబడి గడపకుండా కొంచెం సేపు అయినా బహిరంగ ప్రదేశాల్లో ఆడుకునే విధంగా చూడాలన్నారు. సహజమైన సూర్యకాంతిలో గడపటం, బహిరంగ ఆటలు, నడక, సైకిల్ తొక్కటం వంటివి ప్రోత్సహిస్తే దృఢమైన శరీరంతో పాటు ఆరోగ్యకరమైన దృష్టిని అందిస్తాయన్నారు. ముందస్తు మయోపియా గుర్తింపు కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడానికి ఎల్‌విపిఇఐ హైదరాబాద్, భువనేశ్వర్, విశాఖపట్నం, విజయవాడలోని తృతీయ కేంద్రాల్లో ఇన్వర్ మయోపియా కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - మైలవరం : డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి ఆదేశానుసారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల షాపుల్లో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా విత్తనాలు, ఎరువుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఫారం 0 లైసెన్సుల్లో పొందుపర్చని, పురుగుల మందులు, సర్టిఫికెట్లు చూపించని కారణంగా 8.08 లక్షల స్టాకు అమ్మకాలను నిలుపుదల చేశారు. వ్యాపారస్తులు తమ వద్ద కొన్న విత్తనాలు, ఎరువులకు సంబంధించిన బిల్లులను రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో బాపట్ల జిల్లా కొసరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంత రావు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పీ(ఏలూరు) ఏ.వెంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ అధికారిణి ఏ.సంధ్యారాణి పాల్గొన్నారు.

శాంసంగ్ గెలాక్సీ జెడ్ సిరీస్ ఆర్డర్లు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తమ అధునాతనమైన గెలాక్సీ జెడ్ సిరీస్, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7 కోసం ముందస్తు ఆర్డర్లను తీసుకోవడం ప్రారంభిం చినట్లు సంస్థ మార్కెటింగ్ ఇన్చార్జి కె.తరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 ఇప్పటివరకు గెలాక్సీ జెడ్ ఫోల్డ్ సిరీస్లో ఉన్న అతి సన్నని, తేలికైన అత్యుత్తమమైన గెలాక్సీ డిజైన్, కెమెరా కార్యాచరణ, ఏఐ ఆవిష్కర ణలను కలిగి వుందన్నారు. ఇది అల్ట్రా-స్మార్ట్‌ఫోన్ యొక్క ప్రీమియం పనితీరు, అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు. అదే సమయంలో ఫోల్డ్ తెరిచినప్పుడు పెద్ద, మరింత లీనమయ్యే డిస్ప్లేతో నూతన స్థాయి సామర్థ్యం, ఉత్పాదకతను అందిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు వున్న అత్యంత సన్నని, తేలికైన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 సాంప్రదాయ స్మార్ట్‌ఫోన్ రోజువారీ పోర్టబిలిటీ, సహజమైన అనుభూతిని కోరుకునే వారి కోసం రూపొందించబడిందన్నారు. అతి సన్నని, తేలికైన డిజైన్, విస్తృత శ్రేణి డిస్ప్లేతో, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 మడత పెట్టినప్పుడు సైతం టైపింగ్, బ్రౌజింగ్‌ను సులభతరం చేసి సజావుగా ఆన్-ది-గో అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు.

కంకర లారీ బోల్తా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పశ్చిమ ఇబ్రహీంపట్నం సెవెంత్ డే స్కూల్ సమీపంలో కంకర భారీ లోడుతో వెళ్తున్న లారీ జాతీయ రహదారి పక్కన కల్వర్‌ను దూసుకెళ్లి బోల్తా కొట్టిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. భారీ కంకర లోడు కారణంగా లారీ అదుపు తప్పినట్లు సమాచారం.

ఇష్టారాజ్యంగా టిప్పర్ల లోడింగ్

ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లోని క్రషర్ల కాసుల కక్కుర్తితో టిప్పర్ల లోడింగ్ పరిమితికి మించి కంకర రవాణా చేస్తూ, జాతీయ రహదారిపై కంకర చిమ్ముకుంటూ లారీలు వెళ్తున్నా, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిసిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నించిన వారిపై (అధికారులపై సైతం) క్రషర్ యాజమాన్యం ధన, అధికార ప్రతాపం చూపిస్తున్నారని, దీంతో అధికారులు ఈ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని అధికారులపై మండిపడుతున్నారు. పెద్ద పెద్ద బండరాళ్ళు సైతం పరిమితికి మించి రవాణా చేయడమే కాకుండా, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కంకర రోడ్డుపై పడటం వల్ల నిత్యం పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్రషర్ల రవాణా పై దృష్టి సారించాలని కోరుతున్నారు.

పిఎసిఎస్ ద్వారా ఎరువులు అందించాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందించాలని ఏపీ కౌలు రైతుల సంఘం కృష్ణా జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఉయ్యూరు గ్రామీక భవనంలో జరిగిన ప్రత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూరియాకు కోత విధించినట్లుగా ప్రకటించిందని, యూరియా వాడకం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు హుకుం జారీ చేసింది అన్నారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులను కోరుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయని అన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో వరి నాట్లు ముమ్మరంగా సాగు చేస్తున్నారని, నాట్లు వేసిన రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువుల కొరత లేకుండా చూడాలని వారు కోరారు. సొసైటీల ద్వారా 266 రూపాయలుగా ఉన్న యూరియా బహిరంగ మార్కెట్లో 300 నుండి 350 రూపాయలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని వారు అన్నారు. అధిక ధరలకు అమ్మే షాపులపై వ్యవసాయ శాఖ, విజిలెన్స్ వారు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి, పరిశీలించి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే అన్ని సొసైటీలలో తగినంత యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే శివనాగేంద్రం, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీవీ లక్ష్మణస్వామి, పంచకర్ల రంగారావు, సహాయ కార్యదర్శి టి నరేష్, ఉపాధ్యక్షులు వి మరియ దాసు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో మాజీ గవర్నర్ కుటుంబసభ్యులు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సోమవారం సిక్కిం మాజీ గవర్నర్ స్వర్గీయ వి. రామారావు సతీమణి, కుమారుడు ఇతర కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వీరిని ఆలయ మర్యాదలతో చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీరామ వరప్రసాదరావు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు

అధిక మోతాదులో రసాయనాలు వినియోగించొద్దు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని విస్తరణ అధికారులకు వరి పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సమన్వ యకర్త డా.సుధా రాణి మాట్లాడుతూ వంటల సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగి స్తున్నారని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందన్నారు. రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని తెలియచేశారు. వరిలో చేపట్టాల్సిన ఎరువులు, కలుపు యాజమాన్యంపై సస్యపోషణ శాస్త్రవేత్త వెంకటలక్ష్మి వివరించారు. వరిలో ఆశించే చీడ పీడల యాజమాన్య పద్ధతులను, ఎలుకల యాజమాన్యంలో చేపట్టాల్సిన మెళకువలను సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి తెలియచేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు స్వదేశీయ ఉత్పత్తి పెరగడానికి రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త నవీన్, అవనిగడ్డ, మొవ్వ సబ్ డివిజన్ సహా వ్యవసాయ సంచాలకులు శ్రీమతి జయప్రద, శ్యామల, చల్లపల్లి, అవనిగడ్డ, నాగాయలంక మరియు మోపిదేవి మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

షెడ్యూల్ తెగల సమగ్రాభివృద్ధికి కృషి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో షెడ్యూల్డ్ తెగల సమగ్ర అభివృద్ధికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లాలోని షెడ్యూల్ తెగల సమగ్ర అభివృద్ధి పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పాఠశాల వెలుపల ఉన్న షెడ్యూల్డ్ తెగల బాలలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని, అంగన్వాడి కేంద్రాల్లో నూటికి నూరు శాతం వారిని నమోదు చేయించాలని జిల్లా విద్యాధికారి పి వి జె రామారావు, ఐ సి డి ఎస్ పి డి ఎం ఎన్ రాణిలకు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, సిడిపివోలకు సూచించారు. ఆధార్ కార్డులు లేని షెడ్యూల్డ్ తెగల వారిని గుర్తించి ఆ కార్డులు జారీ చేసేందుకు తగిన చొరవ చూపాలని ఎంపీడీవోలు, తహసీల్దార్లకు సూచించారు. వారికి ఆరోగ్య కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాల బానిసల విముక్తికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని ఐసిడిఎస్ పిడి, వద్దులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడికి సూచించారు. షెడ్యూల్ తెగలకు అవసరమైన నైపుణ్యాలు అందించడానికి కృషి చేయాలన్నారు. వారికి కావలసిన రేషన్ కార్డులు గానీ, ఓటర్ ఐడీలు గాని, ఇంటి స్థలం గాని కేటాయించేందుకు డిఎస్ఓ, ఆర్డీవోలు, తహసీల్దారులు చొరవ చూపాలన్నారు. జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డీఈవో పి వి జె రామారావు, రహదారులు భవనాలు ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు లోకేష్, నటరాజు డీఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, డిపిఓ జే అరుణ, డ్వామా పిడి శివప్రసాద్ పాల్గొన్నారు.

కొండలమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థా నంలో జరుగుతున్న ఆషాడ మాస మహోత్సవాల్లో భాగంగా సోమవారం దేవాల యానికి చుట్టుపక్కల గల చిరు వ్యాపారులు కొండలమ్మ అమ్మవారి కి ఆషాడ మాస సారె ను మేళ తాళములతో, పసుపు బిందెలతో సారె సమర్పించారు. దేవస్థాన అర్చక స్వాములు, సిబ్బంది స్వాగతం పలికి సారె సమర్పణ అనంతరం అమ్మవారికి పూజ లు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

నాగేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలం పోటుమీద గ్రామంలో మాజీ సర్పంచ్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కడవకొల్లు నాగేశ్వరరావు భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సందర్శించి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగేశ్వర రావుతో తమకున్న అనుబంధం స్మరించుకున్నారు. ఆయన వెంట భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, కూటమి నాయకులు ముద్దినేని చంద్రరావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు ఉన్నారు.

తూములో పూడికలు తీసి సాగు నీరందించాలి

ప్రజాశక్తి-మొవ్వ : తూములలో పూడిక తీయించి రైతులకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన కూచిపూడి లో మాట్లాడుతూ మొవ్వ మండలపరిధిలోని అవురుపూడి సెంటర్ నుండి కోసూరు వెళ్లే జిల్లా పరిషత్ రోడ్డు కంగిపోయి దాని కింద ఉన్న పంట కాలువ తూములు పూడి పోవడంతో సాగునీరు రాక ఇబ్బందులు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై గత వేసవిలో గ్రామ సచివాలయంలో ఆర్ అండ్ బి అధికారులకు సంతకాలతో కూడిన అర్జీని అందించినా అధికారులు స్పందించలేదని ఆరోపించారు. అధికారులు ఇప్పటికైనా సమస్యను పరిశీలించి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామ సెంటర్లో ఉన్న చిరు వ్యాపారస్తులు కాలువలలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు నీటి ప్రవాహానికి అడ్డుపడటంత దిగువ ప్రాంతాలకు సాగునీరు అందడం లేదనిఅన్నారు. కావున పంచాయతీ అధికారులు కాలువలో చెత్త,చెదారం ప్లాస్టిక్ కవర్లువేయకుండాచర్యలు తీసుకోవాలని కోరారు.

20న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని పెంజెంద్ర గ్రామంలో ఇందిరా మహల్లో బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బొప్పన శంకర్ గోపాల్ జ్ఞాపకార్థం నిర్వహించే ఈ మెగా వైద్య శిబిరంలో దంత, చెవి ముక్కు గొంతుకు , గుండె, నరాలు, జనరల్ ఫిజీషియన్, మెడిసిన్, ఎముకలు మరియు కీళ్ళ, రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు, రక్త పరీక్షలు ప్రముఖ వైద్యులచే విలువగల ఉచితంగా వైద్య సేవ నిర్వహిస్తా రన్నారు. కావున ఈ వైద్య సేవలను పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉషారామాలో ముగిసిన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : సైల్యాబ్, సర్క్యూట్ల పట్ల పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకోగలిగితే ముందడుగు వేయడానికి అవకాశం ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిని ఎంకే రుబీనా అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం 4వ సంవత్సరం విద్యార్థులకు సైల్యాబ్కు సంబంధించిన అంశాలను వివరించేందుకు గత మూడు రోజులుగా నిర్వహించిన శిక్షణా తరగతులు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రూబీన్ మాట్లాడుతూ ల్యాబ్ ద్వారా సాఫ్ట్వర్ అప్డేట్స్ సైల్యాబ్ పై నిరంతర కృషి కొనసాగాలని అప్పుడే వాటిని అందిపుచ్చుకోగలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగం అధిపతి బి నాంచారయ్య, కళాశాల డీన్ డాక్టర్ సిహెచ్ శాంతిరాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే ఎస్ ఎస్ ప్రసాద్, ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా కే నిత్య, ఎస్ రమేష్ బాబు, బి అనిత ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో అన్ని రంగాలతో పాటు విద్యారంగంలో కూడా పెను మార్పులు చోటు చేసుకున్నా యనీ, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఉపాధ్యాయులంతా కలిసి ముందుకు రావాలని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం గన్నవరం మండలంలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు అందరికీ విద్యనందించే బాధ్యత నుండి క్రమంగా తప్పుకుం టున్నాయనీ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ సంస్కరణలను వేగవంతంగా అమలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ బడి మీద తల్లిదండ్రులకు నమ్మకాన్ని కోల్పోయేటట్లు ఈ సంస్కరణలు ఉంటున్నా యన్నారు. తెలుగు రాష్ట్రంలో తెలుగు మీడియం రద్దుచేసి ఇంగ్లీష్ మీడియం మాత్రమే బోధించే పాఠశాలలుగా మార్చేశారన్నారు. ఉపాధ్యాయులను పాఠాలు చెప్పనివ్వకుండా బోధనేతర పనులు పెంచారనీ, దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుతూ వస్తున్నదన్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం మాత్రమే కాదు, ప్రభుత్వ బడిని రక్షించుకునేందుకు తల్లిదండ్రులతో కలసి యుటిఎఫ్ చేసిన నిరంతరం పోరాటాల కారణంగా ప్రభుత్వ సంస్కరణల వేగాన్ని కొంతవరకు తగ్గించగలిగామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జి. రాజబాబు, మహిళ నాయకురాలు సిహెచ్ రత్నకుమారి, యుటిఎఫ్ నాయకులు, జీవి రవిబాబు, జ్ఞానానందం, దాసరి నవ భారతి, తాతా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న నాయకులు

గన్నవరం నుండి ముదిరాజుపాలెంకు బస్సు : డిఎం

ప్రజాశక్తి-గన్నవరం : స్కూల్, కాలేజీ విద్యార్థుల సౌకర్యం కోసం గన్నవరం డిపో నుండి ముదిరాజు పాలెం కు ఉదయం, సాయంత్రం బస్ నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు ఈ బస్సు సర్వీసు ప్రారంభించామన్నారు. ఈ బస్ ఉదయం 7.30 గంటలకు గన్నవరంలో బయలుదేరి 8 గంటలకు ముదిరాజు పాలెం చేరుతుందనీ, 8.10 గంటలకు ముదిరాజు పాలెంలో బయలుదేరి 08.40 కి గన్నవరం చేరుతుందని తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు గన్నవరంలో బయలుదేరి 6.00 గంటలకు ముదిరాజు పాలెం చేరుతుందని, అక్కడ 06.10 కి బయలుదేరి 06.40 కి గన్నవరం చేరుతుందన్నారు. పురుషోత్తమ పట్నం, కొండపావు లూరు, గోపవరపుగూడెం ,కట్టుబడి పాలెం, ముదిరాజు పాలెం విద్యార్థులు, ప్రయాణికులు ఈ బస్సు సౌకర్యం ను వినియోగించుకోవాలన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - మైలవరం : లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం సెక్రటరీ శీలం రామిరెడ్డి, లయన్ ప్రసన్న దంపతుల కుమారుడు శీలం సాయి వెంకట్ నాగ్ యశ్విన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మైలవరం కోర్టు ప్రాంగణంలో గల ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ పాఠశాలలోని (వికలాంగ) విద్యార్థులకు సోమవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్, జిఎటి వైస్ చైర్ పర్సన్ డాక్టర్ వై.గాంధీ మాట్లాడుతూ పేదలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం చేయటం మంచి కార్యక్రమం అన్నారు. మైలవరం లైన్స్ క్లబ్ ద్వారా మంచి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని రూ. 5వేలను లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు చనుమోలు నాగభూషణంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌సి తిరుమల శెట్టిశ్రీధర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ చలువాది గుప్తా హరీష్ కుమార్, లయన్ సీనియర్ మెంబర్లు గొల్లపూడి వెంకటేశ్వరరావు, టి వెంకటేశ్వరరావు, లేళ్ల ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాకు ముందస్తు చర్యలు

ప్రజాశక్తి - తిరువూరు : మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెతో తిరువూరు పట్టణ ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టనున్నట్లు కమిషనర్ మనోజ అన్నారు. మంచినీటి సమస్య రాకుండా వాటర్ ట్యాంకులు ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. పట్టణంలో విధి దీపాలు వెలగటానికి చర్యలు తీసుకున్నామన్నారు. పారిశుధ్య పనులు అంతరాయం లేకుండా నిరంతర ప్రక్రియ పనులు ప్రారంభిస్తామని కమిషనర్ మనోజ సోమవారం విలేకర్లకు తెలిపారు.

రెడ్డినాయక్ తండాలో తొలి అడుగు

ప్రజాశక్తి జగ్గయ్యపేట : మండ లంలోని రెడ్డినాయక్ తండా గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రభుత్వం పథకాలను వివరిస్తూ ప్రజలనుండి వారి విజ్ఞప్తులను యాప్‌లో నమోదు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, రాష్ట్ర టిడిపి గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గడ్డం హుస్సేన్, గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

కవితా రచన ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 'బహు జన గణ మన' అనే దీర్ఘ కవిత రచనా పుస్తకాన్ని జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి గృహంలో ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ రాసిన ఈ పుస్తకాన్ని సోమవారం ఆవిష్కరించారు.

కార్మికుల ద్రోహులుగా మిగిలిపోవద్దు

ఎఐటియుసి అనుబంధ మునిసిపల్ యూనియన్ ప్రకటనకు ఖండన : కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ : కార్మికవర్గ దృక్పథంతో...కార్మికులకు అండగా నిలవాల్సిన సమయములో...ఉవ్వెత్తున సాగుతున్న ఉద్యమాన్ని నీరుగార్చే రీతిలో... పాలకవర్గాలకు సహకరించే వైఖరితో ఎఐటియుసి అనుబంధ మునిసిపల్ యూనియన్ ప్రకటన ఉందని, దానిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ తెలిపారు. ఈమేరకు వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... మునిసిపల్ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించకుండా, అంత్యత పాశవికంగా, మొండిగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం వైఖరితో విసిగి వేశారిన ఇంజినీరింగ్ కార్మికులు గత 20 రోజుల నుంచి మొక్కవోని దీక్షతో సమ్మె చేస్తున్నారన్నారు. ఈ సమ్మెకు వేలాది మంది మునిసిపల్ కార్మికులు కూడా సమ్మెకు మద్దతుగా, సమైఖ్యంగా అందరూ నిలిచి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకునేందుకు కార్మికులు పోరాడుతున్న క్రమంలో ఎఐటియుసి అనుబంధ మునిసిపల్ యూనియన్ ప్రకటన తమను విస్మయానికి గురి చేసిందని పేర్కొన్నారు. కార్మివర్గానికి మేలు చేసే రీతిలో ఎఐటియుసి అనుబంధ యూనియన్ ప్రకటన ఉండకపోగా, ఉద్యమాన్ని నీరు గార్చే రీతిలో...పాలకవర్గాలకు అవకాశం కల్పించే విధంగా ఉందని అన్నారు. ఎఐటియుసి అనుబంధ యూనియన్ వెల్లడించిన ప్రకటన పూర్తి వివరాల ప్రకారం... కింది విధంగా ఉంది.

ప్రియమైన పారిశుధ్య కార్మికులారా!

'ఎఐటియుసి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు రూ. 26 వేల జీతం చెల్లించాలని దఫదఫాలుగా ఉద్యమం చేపట్టారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వారికి(ఏఐటీయూసీ) వినతి పత్రం ఇచ్చాము. రాష్ట్ర ప్రభుత్వం వారు చర్చలు జరిపి తగు న్యాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం వారు సానుకూలంగా స్పందించారు. ఒక సంఘం తమ స్వార్థం కోసం పారిశుధ్య కార్మికుల జీతాల కోసం సమ్మె చేస్తున్నామని చెబుతుంది. అది వాస్తవం కాదు. గత 18 రోజుల నుండి ఇంజనీరింగ్ కార్మికులకు మద్దతుగా పారిశుధ్య కార్మికులు మద్దతిస్తున్నారని ప్రజాశక్తి దినపత్రికలో రాస్తున్నారు. ఈ సమ్మె కేవలం విజయవాడలోనే జరుగుతుంది. రాష్ట్రంలో ఎక్కడ కూడా జరగటం లేదు. మన యూనియన్ సమ్మెకు పిలుపును ఇవ్వలేదు. కార్మికులు నిజా, నిజాలు గమనించి మన సభ్యులు అందరూ విధులకు హాజరు కావలసిందిగా కోరుతున్నాము'

ఒప్పందం జీవోలు వెంటనే విడుదల చేయాలి

యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కమల డిమాండ్ - 19 మందితో నూతన కమిటీ

ప్రజాశక్తి - విజయవాడ : ఆశ వర్కర్లకు ఇచ్చిన రాతపూర్వక ఒప్పంద జీవోలు వెంటనే విడుదల చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. కమల డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ విజయవాడ ఈస్ట్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల మహాసభ రాణి గారి తోట సిఐటియు జిల్లా కార్యాలయంలో సోమవారం ఎస్. జోత్స్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ గతంలో ఆశ వర్కర్లకు 62 సంవత్సరాల వయోపరిమితి పెంచుతామని, గ్రాడ్యుటీ చెల్లిస్తామని, వెటర్నరీ లీవ్‌లు, సాధారణ సెలవులు ఇస్తామని, మట్టి ఖర్చులు ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీలకు నేటి వరకు జీవోలు రాకపోవడం సరైంది కాదన్నారు. ఇటీవల సిఎం అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా ఆశ వర్కర్లకు కూటమి ప్రభుత్వం 62 సంవత్సరాల వయోపరిమితి గ్రాడ్యుటీ, లీవులు ఇస్తామని ప్రకటన చేసినప్పటికీ ఇంతవరకు జీవోలు విడుదల చేయలేదని వెంటనే వాటికి విడుదల చేయాలని, మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం ఆశ వర్కర్లకు వేతనాలు పెంచాలని ఆమె కోరారు. ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల అనే పేరుతో తల్లికి వందనం వితంతు ఒంటరి మహిళ పెన్షన్లు నిలిపివేశారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా ఆశ వర్కర్లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం 19 మందితో నూతన కమిటీ ఏర్పాటు అయింది. నూతన అధ్యక్షురాలుగా ఎస్. జోత్స్న, కార్యదర్శిగా పి..శ్రీలక్ష్మి, కోశాధికారిగా జి.దయామణి, తోపాటు, కమిటీ సభ్యులుగా హెచ్.శ్యామల, పి.పద్మ, ఎన్.స్వరూప, వి.సుజాత, కె.రాణి, ఎస్‌కె మున్ని, పి మౌనిక, విజయ్ మేరీ, నాగలక్ష్మి, రమాదేవి, ఆర్.శివమ్మ ఎన్నుకయ్యారు. ఈ మహాసభలో విజయవాడ ఈస్ట్ సిటీ సిఐటియు అధ్యక్షులు ఎల్ రాజు , సిఐటియు నాయకులు ఎన్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కోట శ్రీనివాసరావుకు నివాళి

ప్రజాశక్తి - జి.కొండూరు : జి.కొండూరు మండలం వెలగలేరులో ఆదర్శ గ్రామీణ సాంస్కృతిక సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో నటుడు కోట శ్రీనివాసరావుకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నాయకులు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగిన నటులు ప్రపంచ గుర్తింపు పొందిన కోట శ్రీనివాసరావు మృతి అందరి హృదయాలను కలిచివేసిందన్నారు. ఏ పాత్ర పోషించినా జీవం పోసేవారన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మందాడి శ్రీనివాసరావు పోలుదాసు రంగనాయకులు, పోలుదాసు వెంకటరావు, సంపత్ కుమార్, పద్మనాభం, తిరుపతయ్య, పెద్దబ్బాయి, సాంబశివరావు, శివయ్య, దాసరి గోపి నివాళు లర్పించారు.

పేపర్ బ్యాగ్ డే సందర్భంగా ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విద్యాధరపురం బెజవాడ రాజారావు హైస్కూల్ 17 (ఎ) బిఎన్ ఎన్‌సిసి ఆర్మీ వింగ్ విద్యార్థులు పేపర్ బ్యాగ్ విశిష్టతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. బెజవాడ రాజారావు హైస్కూల్ నుంచి చెరువు సెంటర్, సితార, ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ సంచులు వద్దు... కాగితపు సంచులు ముద్దు... అని నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. 17 (ఎ) బిఎన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జి.సి పాండే, హవల్దర్, మం(గ్రా దన్‌వీర్, పాఠశాల ప్రిన్సిపల్ కెఎల్ ప్రసన్న, తదితర ఉపాధ్యాయులు, ఎన్‌సిసి కేర్ టేకర్ డి.సందీప్ కుమార్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌సిసి విద్యార్థులు

హారికకు పరామర్శ

ప్రజాశక్తి - జి.కొండూరు : ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారికను జి.కొండూరు ఎంపిపి వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ పరామర్శించారు. పెడన నియోజకవర్గం కూడురు గ్రామంలోని ఆమె నివాసానికి సోమవారం తిరుపతమ్మ వెళ్లారు. గుడివాడలో బాబు భవిష్యత్తు మోసం గ్యారంటీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న ఆమె కారుపై దాడి జరిగిన విషయం అందరికీ విధితమే. ఈ ఘటనపై తిరుపతమ్మ వివరాలడిగి తెలుసుకున్నారు. అందరం అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు సర్పంచ్ మండల అరుణ, వెంకటాపురం ఎంపిటిసి సభ్యురాలు యరమల విజయశ్రీ, ఐతవరం గ్రామ సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి, జి.కొండూరు వైసిపి గ్రామ అధ్యక్షులు వేములకొండ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బాలికోన్నత జూనియర్ కళాశాలలో ఎంపిసి, బైపిసి విద్యార్థులకు పట్టణానికి చెందిన నీలిశెట్టి సత్యనారాయణ రూ. 15వేలు విలువజేసే మెటీరియల్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు కె హేమామాదవి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

గృహోపకరణాలు దగ్ధం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అనాసాగరం గ్రామానికి చెందిన చాపల మల్లికార్జునరావు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో బలుపు పగిలి మంటలు సోఫా మీద పడి గృహోపకరణ వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. మల్లికార్జున రావుతో పాటు భార్య నవదుర్గకు గాయాలయ్యాయి.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
7
మంగళవారం 15 జూలై 2025

ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ : డియస్‌పి ధీరజ్ వినీల్ ఆదేశాలు మేరకు స్థానిక గౌతమ్ స్కూలు విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన, మత్తు పదార్థాలు, కాల్‌మనీ, తదితర అంశాలపై ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. సోమవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని గౌతమ్ స్కూలు విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు అవగాహన సదస్సులో మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడ్, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలు సేవించే వారిపై పోలీస్ కేసులు బుక్ చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తారన్నారు. ఏదైనా సమస్యలు ఎదురైనపుడు 1930 కాల్ గురించి, డయల్ 112 కాల్ ఉపయోగం, వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, గౌతమ్ విద్యార్థులు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్

రాష్ట్రంలో అరాచకపాలన : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, మహిళలపై దాడులు పెరిగిపోయాయని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని తాడంకి గ్రామంలో జడ్పిటిసి ఏను వెంకటరమణకుమారి గృహంలో వైఎస్ఆర్ పార్టీ పమిడిముక్కల మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని, అదేబాటలో ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా అమ్మఒడి, సచివాలయ వ్యవస్థ తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, మంటాడ ఎంపీటీసీ మీరుగలక్ష్మి, పాతూరి చంద్రపాల్, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, గురికేపూడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపై జిల్లాలోని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు రిసోర్స్ పర్సన్ లతో సమావేశం నిర్వహించి క్లస్టర్ల వారీగా సుదీర్ఘంగా లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 వ తరగతిలో 141 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరకపోవడం సరికాదన్నారు. అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు పైగా ఉండాల్సినప్పటికీ కేవలం 30 నుంచి 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఒకటవ తరగతి నుండి రెండో తరగతికి విద్యార్థులు మారుతున్నప్పుడు కింది తరగతిలో ఉన్నంత మంది విద్యార్థులు పై తరగతులకు ఎందుకు రాలేదు కారణాలు విశ్లేషించాలని సూచించారు. ఇది చాలా తీవ్రమైన విషయంగా పరిగణిం చాలన్నారు. ఇకనైనా అందరూ కలిసికట్టుగా నూటికి నూరు శాతం కషి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల నమోదు లేకుంటే ఆ పాఠశాలలు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గమనించాలన్నారు. మంగళవారం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి విద్యార్థుల నమోదు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పీవీజే రామారావు, ఎంఈఓ లు, పలువురు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌జిఈసిలో ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్ర వైద్యాలయం సౌజన్యంతో సోమవారం మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకష్ణ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, విజ్ఞాన్ జ్యోతి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ చీఫ్ పాట్రోన్ బొప్పన తారాచంద్, గౌరవ అతిథులుగా, పాయినీర్ ఆటో వరల్డ్ డైరెక్టర్ చక్రి, మేడసాని రవీంద్ర పాల్గొన్నారు. తమ కళాశాల విద్యార్థులకు, సిబ్బందికి ఉచితంగా వైద్య సదుపాయాన్ని జూలై 14, 15, 16 తేదీలలో నిర్వహిస్తు_న్నట్లు, దానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ పేర్కొన్నారు. కంటి వైద్యులు డాక్టర్ ప్రియాంక అలుగుడి, డాక్టర్ నలిన్ షా, బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ మేనేజర్ ఎం.రమేష్, శంకర నేత్ర వైద్యాల యం సిబ్బంది కాళీ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, డైరెక్టర్స్ డాక్టర్ పి. సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పుల్లేకుండా చూడాలి : ఆర్‌డిఓ

ప్రజాశక్తి ఉయ్యూరు : ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని ఉయ్యూరు ఆర్డీఓ బి. హేలాషారోన్ బీఎల్వోలకు సూ చించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో సోమవారం మండలంలో బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఓటర్లజాబితా తయారీలో, ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, తరువాత బీఎల్వోల విధులను ఆర్డీఓ సవిరంగా తెలియజేశారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా ఖచ్చితంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. తహసీల్దార్ సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం అభినందనీయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఆత్మీయ కుటుంబ సభ్యులు అడుసుమిల్లి నారాయణరావు మృతి బాధాకరమని పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్ అన్నారు. నారాయణరావు మృతదేహాన్ని సందర్శించి నివాళుర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నారాయణరావుకళ్ళు దానం చేయడం వల్ల మరోకరికి జీవితం ఇచ్చిన వారవు తారన్నారు. నేత్రదానం చేయడం పట్ల మృతుని కుటుంబసభ్యులను అభినందించారు.

సుపరిపాలన కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ఆరో వార్డులో నాయి బ్రాహ్మణ బజార్‌లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. సోమవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని సుపరిపాలన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చందన నరసింహారావు, ఎలవర్తి చిన్న, మూడో వార్డు సభ్యులు కడప వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మి, నారాయణ, మండలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం బాపులపాడు మండలం కానుమోలు, ఆరుగొలను గ్రామాల్లో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి జరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఏడాదికాలంలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వల్ల రైతులుకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల చేసి ఖరీఫ్ సీజన్ ను సకాలంలో ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, ఆళ్ళ గోపాలకష్ణ, పుట్టా సురేష్, చిరుమామిళ్ల సూర్యం, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, నీటి సంఘాల అధ్యక్షులు నల్లిబోయిన గోపాలకష్ణ, కాటుమల పద్మి, రాహుల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఘంటసాల : కూటమి ప్రభుత్వ ఏర్పాటు అయిన ఏడాది కాలంలో ప్రతి ఇంటిలో సంక్షేమ పథకాల వెలుగులు నిండాయని శ్రీకాకుళం సర్పంచ్, క్లస్టర్ ఇన్చార్జి ఘంటసాల-1, సర్పంచుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముప్పనేని రవిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలిసి సర్పంచ్ ఇంటింటికి తిరిగి ఏడాది పాటు చేపట్టిన సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పాటిబండ్ల నరేష్, కోడి శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని టిడిపి మండల అధ్యక్షులు వీరపనేనిశివరాంప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని చాగంటిపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో వీరపనేని శివరాం ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు కోట వీరబాబులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. కళ్ళం వంశీకష్ణారెడ్డి, మట్ట అమత బాబు, వీరంకి వరహాల రావు, చాగంటి తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ మండలంలో...

తోట్లవల్లూరు మండలంలో..

ఒక్కో గ్రామం నుంచి రెండు కుటుంబాలను దత్తత తీసుకుంటా

- ప్రముఖ పారిశ్రామికవేత్త అప్పికట్ల అప్పారావు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్షిప్) కార్యక్రమాన్ని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సాయిబాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. విశ్వనాథపల్లి గ్రామం నుంచి 10 నిరుపేద కుటుంబాలను, కోడూరు మండల వ్యాప్తంగా ఒక్కొక్క గ్రామం నుంచి 2 నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుంటానని ప్రముఖ పారిశ్రామికవేత్త అప్పికట్ల అప్పారావు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సూచనలను మేరకు ఈ మహత్తర కార్యక్రమాన్ని తాను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అప్పారావును అభినందించారు.

ఆదినారాయణకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు జరుగు ఆదినారాయణను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఘనంగా సత్కరించారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించగా అనంతరం ఆదినారాయణ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఆయన తనయుడు మండలి వెంకట్రాములను సత్కరించి కతజ్ఞతలు తెలిపారు. తనను ఏఎంసీ డైరెక్టర్ పదవికి సిఫారసు చేసిన సందర్భంగా సత్కరించి కతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రంశెట్టి దామోదర్, కోడూరు పట్టణ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, టిసి రేపల్లె రవీంద్ర, లింగారెడ్డి పాలెం ఉపసర్పంచ్ బషీర్ మోహిద్దీన్, లింగారెడ్డి పాలెం గ్రామ కన్వీనర్ దాసరి వెంకటకష్ణారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి-మొవ్వ : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మొవ్వ ప్రాజెక్ట్ మహాసభ ఎస్ విజయ లక్ష్మి అధ్యక్షతన సోమవారం ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనియన్ జిల్లా కార్యదర్శి కె రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. పనిచేయని ఫోన్లను వెనక్కి తీసుకొని మంచి ఫోన్లు అందించాలని కోరారు. అనంతరం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) మొవ్వ ప్రాజెక్ట్ కుఎన్నికల నిర్వహించారు. మొవ్వ ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షురాలుగా, ఎస్ విజయలక్ష్మి, కార్యదర్శి గా తాతా శివకుమారి, కోశాధికారి గా సి. హెచ్. సునీతలు ఎన్నికయ్యారు. ఈ ఈ మహాసభలో జిల్లా నాయకురాలు అన్నపురెడ్డి నాగమణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం డి కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై ఆరోపణలు తగదు : టిడిపి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం అభివృద్ధి కోసం శ్రమిస్తున్న మంత్రి కొల్లు రవీంద్రపై పేర్ని నాని అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గు చేటని మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ నాయకులు విమర్శించారు. పెడన నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి నేతలు దిలీప్ కుమార్, మాదివాడ రాము, సయ్యద్ ఖాజా, రామగాని రత్నాకర్ మాట్లాడారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఉప్పాల హారికపై దాడి జరగకపోయినా ఏదో జరిగిపోయిందని రాష్ట్రంలో అల్లర్లు సష్టించేందుకు పేర్ని నాని పథక రచన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉప్పాల కుటుంబంపై ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నావో చెప్పాలని డిమాండ్ చేశారు.

షోరూమ్‌ను ప్రారంభిస్తున్న లోకేష్

దేవి ధామ్ సిల్వర్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోనిన్ ఎఫ్ఎమ్ ప్లాజాలో మంగళగిరికి చెందిన వ్యాపారవేత్త చల్లా నాగరాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన దేవి ధామ్ సిల్వర్ షోరూమ్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గవర్నర్ పేటకు చేరుకున్న మంత్రి లోకేష్ కు షోరూమ్ నిర్వాహకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం దేవి ధామ్ సిల్వర్ షోరూమ్ ను రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌ను షోరూమ్ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. అనంతరం దేవి పవిత్ర గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌ను మంత్రి సందర్శించి అందరితో ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరవధిక సమ్మె

స్తంభించిన శానిటేషన్ కార్యకలాపాలు

ప్రజాశక్తి - విజయవాడ : ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె సోమవారానికి 20వ రోజుకు చేరగా, ఈ సమ్మెకు మద్దతుగా వేలాది మంది పారిశుధ్య కార్మికులు కూడా విధులను బాయ్‌కాట్ చేసి పూర్తి స్థాయిలో రెండోరోజు ఆందోళనలో పాల్గొన్నారు. ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమ్మె రోజు రోజుకు ఉధృతమవుతూ ఉవ్వెత్తున సాగుతుంది. ఇంజినీరింగ్ కార్మికులతో పాటు శానిటేషన్ కార్మికులు కూడా తోడు కావడంతో వీధుల్లో శానిటేషన్ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సమ్మె ఉధృత రూపం దాల్చింది. ధర్నా చౌక్ ఏరియాలోని రోడ్లు, దాని పరిసర ప్రాంతాలు కార్మికులతో నిండిపోయింది. చీపురు పట్టి వీధులను శుభ్రం చేయాల్సిన కార్మికులు తమ తోటి ఇంజినీరింగ్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరశిస్తూ పారిశుధ్య కార్మికులందరూ పెద్దఎత్తున ధర్నా చౌక్‌ను వేదికగా చేసుకొని ఆందోళనను ఉవ్వెత్తున నిర్వహిస్తున్నారు. జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులు చేసిన నినాదాలతో ధర్నా చౌక్ దద్దరిల్లిపోయింది. సోమవారం జరిగిన సమ్మెకు యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షత వహించగా, యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడారు. 20 రోజుల నుంచి వివిధ రూపాల్లో సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించాలనుకుంటే...అంతకంటే పది రెట్లు మొండిగా కార్మికులు ఉద్యమాన్ని కొనసాగిస్తారని హెచ్చరించారు. లీడ్ మేస్త్రీలు దగ్గర నుంచి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆపై అధికారులు కూడా కార్మికులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి స్టీఫెన్ బాబు, నాయకుల టి.ప్రవీణ్, టి.తిరుపతమ్మ, వి.సాంబులు తదితరులు పాల్గొన్నారు. నల్ల శ్రీను, శివ, నారాయణ, సైదులు, టి.చిన్న, వెంకట్రావు, స్వరూప, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, కిషోర్, ఎంబుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** మున్సిపల్ కార్మికుల సమ్మె – జీతాల పెంపు, కనీస వేతనం 26 వేలు అమలు, సంక్షేమ పథకాల అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, రిటైర్మెంట్ వయసు 62 పెంపు, హెల్త్ ఇన్సూరెన్స్ అమలుకు జరిగే ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ మేస్త్రి యం వాసు, వి శ్రీను, కరెంట్ శ్రీను, నోజు, డోమినిక్ రాజు, అప్పలరాజు, సుబ్బారావు, జోజి , విజయ్ కుమార్, దుర్గారావు, శివరామకష్ణ, తిరుపతి రావు, రాజేష్ , క్రాంతి, లక్ష్మీ నారాయణ, లక్ష్మణ్, రమ , ఆర్ శ్రీను, హానుమంత్, వెంకయ్య, ప్రకాష్, రామారావు పాల్గొన్నారు. **తిరువూరు :** మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న నిర వధిక సమ్మె రెండవ రోజు కూడా కొనసాగింది. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు చేస్తున్న కార్మికులు చేస్తున్న దీక్షను వైసిపి నియోజక వర్గ ఇన్ ఛార్జ్ నల్లగట్ల స్వామి దాస్ పార్టీ నేతలతో కలిసి సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కాలసాని నాగేశ్వరరావు, చలమాల సత్య నారాయణ, మోదుగు ప్రసాద్, వెలుగోటీ ఆదినారాయణ, సీఐటీయూ నాయకులు ఎస్వీ.భద్రం, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పురపాలక సంఘం ఇంజినీరింగ్ వర్కర్లు సోమవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తూ బిక్షాటన చేశారు. పురపాలక సంఘ కార్యాలయం ఎదుట బిక్షాటన ప్రారంభించారు. పురవీధుల్లో తిరుగుతూ బిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోపీనాయక్, ఇంజినీరింగ్ వర్కర్ల నాయకులు, ఇంజినీరింగ్ వర్కర్లు పాల్గొన్నారు. జీవో నెంబర్ 36 ప్రకారం రూ.36 వేల జీతం చెల్లించాలని, కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్‌ను 62 సంవత్సరాలకు పెంచాలని, ఇంజినీరింగ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద బీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పరిమి రవి, శ్రావణ్ కూమార్, దారేల్లి ఆశోక్, దాసు, బ్రహ్మం, కార్మికులు పాల్గొన్నారు.

విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించిన సమ్మెలో మాట్లాడుతున్న కాశీనాథ్

తిరువూరులో...

ఇబ్రహీంపట్నంలో...

స్మార్ట్ మీటర్లు బిగించొద్దని ఆందోళనలు

మధురానగర్‌లో ఆందోళన చేస్తున్న స్థానికులు

విజయవాడ : స్మార్ట్ మీటర్లు బిగించొద్దని, బిగించిన వాటిని తొలగించాలని, అదనపు సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మధురానగర్ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మధురానగర్ కరెంట్ ఆఫీస్ వద్ద అర్జీలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.రామలింగేశ్వర రావుకు అర్జీలు అందజేశారు. ధర్నాకు మద్దతు తెలిపిన సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్ కె షకీలా యు శివలింగేశ్వరరావు పౌర సంక్షేమ సంఘం సెంట్రల్ సిటీ సహాయ కార్యదర్శి పి.కృష్ణమూర్తి జి వెంకటేశ్వరరావు బి శివప్రసాద్ ఎం శివ బి లక్ష్మణరావు వై మురళి మహిళా సంఘం నాయకులు ఎస్.కె ఆశ,స్థానిక పెద్దలు ఆంజనేయులు సాయికుమార్, నాగేశ్వరరావు రామానుజం ఉన్నారు. **కంచికచర్ల :** పెరిగిన విద్యుత్ ధరలు తగ్గించటంతో పాటు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త మందా వజ్రయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీటర్ జోసెఫ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరిట విద్యుత్ ధరలను పెంచి సామాన్యుల ప్రజలకు భారం మోపిందని ఆరోపించారు. విద్యుత్ ధరలు తగ్గే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. అనంతరం ఎలక్ట్రికల్ ఇంజనీర్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, అబ్దుల్ అన్సారి, కంచికచర్ల వీరులపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరరు రవిబాబు, తోట గోపాలరావు, కాంగ్రెస్ నాయకుడు సూదుల పూర్ణ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలసిట్టి సత్యనారాయణ, జులేహ పాల్గొన్నారు. **విజయవాడ సిటీ :** విద్యుత్ భారాలపై చిట్టినగర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు మాట్లాడారు. విద్యుత్ రంగం పరిరక్షణ కోసం ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా ఆదాని స్మార్ట్ మీటర్ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమంగా విద్యుత్ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల అభ్యంతరాలను సెక్షన్ ఏఈకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సూరిబాబు సిపిఎం నాయకులు పి.దుర్గారావు, జి.బాల దుర్గారావు, ఎన్.చిన్నగురప్ప. కోరాడ వెంకటలక్ష్మి కె.రాము, దుర్గ, పి.శ్రీనివాస్, ఎస్.కామరాజు పాల్గొన్నారు.

చిట్టినగర్‌లో ఆందోళన చేస్తున్న నాయకులు

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకుడు రాజేంద్రకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో యాన్ ఇంప్రూవ్డ్ ఆర్టిఫిషియల్ న్యూరాల్ఫిజ్జీ సిస్టం ఫ్రేమ్ వర్క్ టు కంట్రోల్ క్వాలిటీ ప్రేడిక్షన్ ఇన్ సాఫ్ట్వేర్ సిస్టమ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈ పిహెచ్‌డిని ప్రదానం చేశారన్నారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ డాక్టర్ ఎం.బాబు రెడ్డి కృష్ణ యూనివర్సిటీ వారి పర్యవేక్షణలో జరిగిందన్నారు. సాఫ్ట్‌వేర్‌లో లోపాలు ముందస్తు గుర్తింపునకు హైబ్రిడ్యూరల్ పజ్జి మోడల్‌ను అభివృద్ధి చేశారన్నారు. ఈ విధానం ద్వారా అభివృద్ధి దశలోనే లోపాలను గుర్తించి నాణ్యతను మెరుగుపరచడంతో పాటు బీజాన్ని తగ్గించడంలో వినియోగదారుల సంతృప్తిని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రను పలువురు అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ మైలవరం నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సల్మాన్, సురేష్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, జి.కొండూరు : ఏపీడబ్ల్యూజెఎఫ్ మైలవరం నియోజకవర్గ నూతన కమిటీని సోమవారం ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా టంగుటూరి శ్రీనివాస్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వీసం సురేష్, సల్మాన్, కోశాధికారిగా మేకల భానుమూర్తిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, టీ.హరికృష్ణ, పల్లెటి కాంతారావు, సహాయ కార్యదర్శులుగా సిహెచ్ రాంబాబు, పల్లె నరేష్, యు.వెంకట్ లతో పాటు కార్యవర్గ సభ్యులుగా అడపా శివ, చల్లా రవీంద్ర, క్రొముది, ఏ. బాబు, ఎం.రమేష్, రాజా రెడ్డి, దాసి ప్రతాప్‌ను ఎన్నుకున్నారు.

సల్మాన్

సురేష్

నూతన కమిటీకీ పలువురు శుభాకాంక్షలు తెలిపారు. పలు తీర్మానాలను నూతన కమిటీ ఆమోదం తెలిపింది. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలనీ, అక్రిడేషన్ కమిటీ ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలని, అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, మీడియా సిబ్బంది పై దాడి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం పాటు జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేయడం సరికాదనీ పలు తీర్మానాలను నూతన కమిటీ ఆమోదం తెలిపింది.

హాజరైన జర్నలిస్టులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.